విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 7, జనవరి 2025 | 8 పేజీలు

ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్య తగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను, ప్రజల నుంచి

-2లో

భవన నిర్మాణ కార్మిక..

సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి డిమాండ్

విశాలాంధ్ర - కడప రూరల్ : భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునఃప్రారం భించాలని నిరాహారదీక్షను సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, కడప జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసీ బాదుల్లా, ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ ఉద్దె. మద్దిలేటిలు ప్రారంభించారు. సోమవారం భవన నిర్మాణ కార్మిక సమస్యలను పరిష్కరించాలని కడప నగరంలోని కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి, మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డును పునః ప్రారంభిస్తామని మొదటి సంతకం సంక్షేమ బోర్డు ఫైల్ మీద పెడతామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చి దాదాపుగా ఏడు నెలలు గడిచిపోయిన చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ప్రతినెలా మంత్రివర్గ సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రంలో 50 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ ప్రయోజనాల కోసం ఒక నిర్ణయం కూడా తీసుకోకపోవడం చాలా దారుణం అన్నారు. 2019 నుండి ఇప్పటివరకు. గత ప్రభుత్వం వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వచ్చే పథకాలు మెటర్నటి ప్రసవం బెనిఫిట్ 20 వేలు, కార్డు వున్న కార్మికుడు సాధారణ మరం చెందితే 80 వేలు, పని ప్రదేశంలో యాక్సిడెంట్ జరిగి మరణిస్తే 5 లక్షలు, అంగవైకల్యం చెందితే 2 లక్షల వరకు వచ్చేది. కార్డు వున్న కార్మికుని అమ్మాయికి పెళ్లి జరిగితే పెళ్లికానుక 50 వేల నుండి ఒక లక్ష వరకు వచ్చేది ప్రక్క రాష్ట్రాలలో ప్రతి పండుగకు 3 వేల రూపాయలు యిస్తున్నారు. గత ప్రభుత్వాల వల్ల మన రాష్ట్రంలో యివ్వడంలేదన్నారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుని పిల్లలకు స్కాలర్షిప్ 5 వేల నుండి 50వేల వరకు యిస్తున్నారు. మన రాష్ట్రంలో ఇవ్వడం లేదన్నారు. గత ప్రభుత్వం నవరత్నాల పేరుతో సంక్షేమ బోర్డులో ఉన్నటువంటి పథకాలన్ని తొలగించి కార్మికులను మోసం చేశారన్నారు. 2019 నుండి ఇప్పటివరకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి దాదాపుగా 42, వేలు క్లెయిమ్స్ పెండింగ్ లో ఉన్నప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు కూటమి ప్రభుత్వమైన భవననిర్మాణ కార్మికల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ఉండాలని వారు కూటమి

-2లో

కోడిపందెలు చట్టరీత్యా నేరం

జాయింట్ కలెక్టర్ అదితిసింగ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కోడి పందెములు నిర్వహించుట పాల్గొనుట చట్టరీత్యా నేరం అని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలోని సభా భవనంలో ప్రజా వినుతుల పరిష్కార వేదిక నందు కోడి పందెములు నిర్వహించుట - పాల్గొనుట చట్టరీత్యా నేరం అనే గోడపత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ కోడి పందెములు నిర్వహించుట - పాల్గొనుట చట్టరీత్యా నేరం మని జీవ జంతు సంరక్షణ చట్టం సెక్షన్ 34/1960 మరియు సెక్షన్ 10/1974 ప్రకారం కోడి పందెములు నిర్వహిం చుట చట్టరీత్యా నేరం అన్నారు. అందులో పాల్గొన్న వారు గాని, ప్రోత్సహించిన వారు గాని ఏ స్థలములో నిర్వహిస్తారో వారికి కూడా వర్తిస్తుందన్నారు. కోడి పందెములు నిర్వహించినచో 144 సి ఆర్ పి సి ప్రకా రం శిక్షార్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ శారదమ్మ, వ్యవ సాయ శాఖ జెడి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్తు సీఈవో ఓబులమ్మ, సంవర్ధక శాఖ అధికారులు వెంకట రమణ య్య, లీలా స్వర్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట...

యువత చదువుతో పాటు, క్రీడల్లో రాణించాలి

ఆర్సి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో టిడిపి నాయకులు మౌర్య రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : కూటమి ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేసిందని, ఏపీ రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో అన్నమయ్య జిల్లాను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తు న్నారన్నారు. టిడిపి నాయకులు మౌర్యరెడ్డి లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామంలో శివాజీ ఆధ్వర్యంలో ఆర్సి క్రికెట్ టోర్నమెంట్‌ను

-2లో

ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు మహిళలు మృతి
- మరో మహిళ పరిస్థితి విషమం
- ఐదు మందికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -రామసముద్రం: అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం మాలేనత్తం గ్రామపంచాయతీ సింగం వారి పల్లె చింపరపల్లె గ్రామానికి చెందిన 25 మంది భక్తులు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం గడచిన శు క్రవారం వచ్చే ముక్కోటి ఏకాదశి పురస్కరిం చుకొని పాదయాత్ర చేపట్టారు. అయితే సోమవారం వేకువజామున చంద్రగిరి మండలం నరసింగాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి చెందగా మరో మహిళ మృత్యువుతో పోరాడుతోంది. మరో నలుగురు తీవ్ర గాయాలయ్యాయి మదనపల్లి ప్రభుత్వ వైద్యశాల నుండి తిరుపతి రుయా ఆసుపత్రికి 108 వాహనం అత్యవసరం గా రోగిని తీసుకెళ్తుండగా సింగం వారి పల్లికి చెందిన లక్ష్మీదేవి (48) చింపర పల్లి గ్రామానికి చెందిన పెద్ద రెడ్డమ్మ (45) మృతి చెందగా తులసమ్మ తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో మృత్యువు తో పోరాడుతోంది. రెడ్డమ్మ యశోద రమేష్ చిన్నరెడ్డమ్మ తీవ్ర గాయా లతో ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు లక్ష్మమ్మ కు కుమార్తెలు సుప్రియ కల్పన కుమారుడు నవీన్ ఉన్నారు. అలాగే మరో మృతురాలు పెద్దరెడ్డమ్మకు పెద్ద కుమారుడు రెడ్డి మోహన్ డిప్లమా చదువుతుండగా చిన్న కుమారుడు రెడ్డి ప్రసాద్ పదవ తరగతి చదువుతున్నాడు. అన్ని కుటుంబాలు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. కూలి చేస్తే గాని పొట్ట గడవని కుటుంబాలే విషయం తెలుసుకున్న మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాలేనత్తం పంచాయతీ టిడిపి నాయకుడు మల్ రెడ్డి రూపేష్ రెడ్డిని ఫోన్ ద్వారా సంప్రదించి సంఘటన స్థలానికి పంపి క్షతగాత్రులను ఆసుపత్రిలో మెరుగైన వైద్యం

-2లో

ఓఎన్జీసి స్కాలర్‌షిప్ అందుకున్న విద్యార్థికి వీసీ ప్రశంసలు

విశాలాంధ్ర- కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాల యం జియాలజి శాఖ విద్యార్థి కె.ఇమ్మాన్యు యేల్‌కి ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్జీసీ) నుంచి మెరిట్ స్కాలర్ షిప్ మంజూరు అయ్యింది. ఓఎన్జీజీసీమెరిట్ స్కాలర్ షిప్ కింద ఈ విద్యార్థికి ఉన్నత విద్య కొనసాగించేందుకు ఏడాదికి రూ. 50 వేలు ఇవ్వనున్నారు. పేద కుటుంబం నుంచి వచ్చిన ఈ విద్యార్థి డిగ్రీలో 8.9, పీజీ మొదటి రెండు సెమిస్టర్లలో 9.0 జిపిఎ సాధించి ప్రతిభను చాటారు. ఈ ఉపకార వేతనానికి జాతీయ స్థాయిలో దాదాపు 2 వేల మంది దరఖాస్తు చేయగా ప్రతిభా ప్రాతిపదికన వైవీయూ క్యాంపస్ పీజీ కళాశాల జియాలజి విద్యార్థి ఇమ్మాన్యుయేల్ ఎంపిక కావడం హర్షణీయమని వైవీయూ వీసీ ఆచార్య కె. కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పుత్త పద్మ , ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, భూగర్భశాస్త్ర విభాగాధిపతి వి. సునీత, ఆచార్య కె. రఘుబాబు, ఆచార్య ఎన్. జయరాజు, సహాఆచార్యులు ఎస్. శ్రీనివాస్ గౌడ్, అకడమిక్ కన్సల్టెంట్లు అభినందించారు. నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఎన్.జి.ఆర్.ఐ) ఇంటర్న్‌షిప్‌కు దేశవ్యాప్తంగా 400 దరఖాస్తులను వడపోసి వైవీయూ జియాలజీ విద్యార్థులను ముగ్గురిని ఎంపిక చేసిన విషయాన్ని ఆ శాఖ విభాగాధిపతి ఆచార్య వి.సునీత అధికారుల దృష్టికి తెచ్చారు. జాతీయస్థాయిలో విద్యార్థులు పోటీపడి రాణించడం, మెరిటెస్కాలర్‌షిప్‌ను కైవసం చేసుకోవడం యోగివేమన విశ్వవిద్యాలయం జియాలజి విభాగ నైపుణ్యతకు నిదర్శ నమని వైవియు వి.సి. ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైవియు ప్రజా సంబంధాల విభాగం సంచాలకులు డాక్టర్ సరిత పాల్గొన్నారు.

10న తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

విశాలాంధ్ర-అట్లూరు: బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూరు మండలం కొం డూరు గ్రామం లో అర్హులైన పేద లం దరికీ ఇంటి స్థలం ఇండ్లు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఏరియా సమితి ఆధ్వర్యంలో అప్లికేషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ ఇంటి స్థలం ఇస్తాం ఇల్లు కట్టిస్తాం గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం మరియు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలం మరి గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి సాగు భూమి రెండు ఎకరాలు ఇస్తామని చెప్పినటువంటి హామీని ఇప్పటికి నెరవేర్చకపోవ డం ప్రజలను మభ్య పెట్టే విధంగా ఉంది తప్ప ఇచ్చినటువంటి హామీని నెరవేర్చుకోవడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారన్నారు. అర్హులైన పేదలు ఈనెల 10వ తేదీన జరగబోతున్న ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

... బాధ్యతగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి) వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాల న్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌక ర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగిం చుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, పాల్గొన్నారు.

... రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)అందించేందుకు సహాయ సహకారా లు అందించారు. మృతదేహాలను స్వగ్రామానికి తరలించే దుకు ఏర్పాట్లు చేయించారు. ఒకే రోజు రెండు గ్రామాలలో ఇద్దరు కుటుం బ లోని పెద్దదిక్కులను కోల్పోవడంతో ఆ కుటుంబాలు తీవ్ర ఆవేదన కు గురయ్యాయి ప్రభుత్వం ఆదుకొని అండగా నిలవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు బ్రెయిలీ: జెవివి

విశాలాంధ్ర-పులివెందుల: అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు లూయి బ్రెయిలీ అని జనవిజ్ఞాన జాతీయ సమాచార కార్యదర్శి సనావుల్లా కొనియాడారు. లూయి బ్రెయిలీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ 1809 జనవరి 4వ తేదీన పారిస్ దగ్గరలోని క్రూవే అను గ్రామంలో సైమన్ బ్రెయిలీ మోనిక్ బ్రెయిలీ బ్రెయిలీ అంపతులకు బ్రెయిలీ జన్మించా రన్నారు. బాల్యంలో ప్రమాదంశాత్తూ రెండు కళ్లను కోల్పోయిన 4వ యేట పూర్తిగా గుడ్డివాడయ్యా రన్నారు. పారిస్‌లో 1784లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలకు బెయిలీ చదువుకునేందుకు వెళ్లారన్నారు. బ్రెయిలీ అసాధారణ ప్రతిభ, సామర్థ్యాలు గల విద్యార్థి గా రాణించి అప్పటికి అమలులో ఉన్న లైన్‌టైపు పద్ధతిలో చదువుకుని 17 సంవత్సరాల వయసులోనే అదే పాఠశాలలో ప్రొఫెసరుగా నియమితుల య్యార న్నారు. అంధుల లిపి కోసం పగలు విద్యార్థులకు బోధిస్తూ, రాత్రులు అంధులు తేలిగ్గా చదవగలిగే రాయగలిగే లిపి తయారు చేశారని తెలిపారు. ఒక గీతకాకుండా చుక్కలు చుక్కలుగా ఉంటే చదవటం తేలిక అని బ్రెయిలీ నిర్ణయానికి వచ్చి తన శిష్యులు తమ గురువు రూపొందించిన లిపికి గుర్తింపునివ్వాలని పోరాటం చేశారని వెల్లడించారు. అనంతరం లిపికి అధికార గుర్తింపునిచ్చి బ్రెయిలీని తమ దేశపు ముద్దుబిడ్డగా కొనియాడిందని తెలిపారు. అందుకే అంధుల మనసుల్లో వారి మునివేళ్లలో చిరకాలం బ్రెయిలీ జీవిస్తూనే ఉంటారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా బ్రెయిలీ లిపికి గుర్తింపు వచ్చిందన్నారు. బ్రెయిలీ 1952 జనవరి 6వ తేదీన 43వయసు ప్రాయంలోనే మరిణించారని తెలిపారు. బ్రెయిలీని స్ఫూర్తిగా తీసుకుని అంధులు మరింత ప్రగతి సాధించాలని ఆయన కోరారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి: టిడిపి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం లో ప్రభుత్వ భూము లను ఆక్రమించిన అక్రమార్కు లపై చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల లో ప్రభుత్వ భూ ఆక్రమణలపై ఇచ్చిన అర్జీలకు అధికారు లు స్పందించడం లేదన్నారు. పులివెందుల పట్టణం లో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఇండ్ల ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నా రన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన వారిలో స్పందనే లేదన్నారు. పట్టణంలోని రంగనాథ స్వామి దేవస్థానం సమీపంలో సర్వే నంబర్లు 295/1, 295/3,295/5, 295/8,296, వంక పరంబోగు, రాళ్లగుట్టలు, చుక్కల భూమి, కాలువల పై ప్లాట్లు వేసి ఈ సర్వే నంబర్లలోని భూమిని ఇష్టానుసారంగా అమ్ము కున్నా రన్నారు. ఎర్రగుడి పల్లె, వెలమవారిపల్లె ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 99,101,215, 216,133, 139,164, ఈ సర్వే నెంబర్లు కూడా ఆక్రమించుకొని ప్లాట్లు వేసి ఇష్టారాజంగా అమ్ముకున్నారన్నారు. ఈ విషయమై తాసిల్దార్ కు, ఆర్డీవో కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన, అర్జీ ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములను భూ బకాసురులు ఈ విధంగా అమ్ము కుంటూ పోతూ ఉంటే రెవెన్యూ అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారని ఆయన అన్నారు. తొందర్లో ఈ విషయమై జిల్లా కలెక్టర్ ను కలిసి, తర్వాత రెవెన్యూ మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్తా మన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ స్థలాలలో ప్రభుత్వ సూచిక బోర్డులు నాటాలని ఆయన కోరారు.

..సంక్షేమ బోర్డును పున:ప్రారంభించాలి

(మొదటి పేజీ తరువాయి) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ కడప జిల్లా డిప్యూటీ సెక్రటరీ కెసి. బాదుల్లా, ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ ఉద్దె.మద్దిలేటి మాట్లాడుతూ గత ప్రభుత్వం సంక్షేమ బోర్డులోని నిధులను విడతల వారీగా 16 వందల కోట్లరూపాయలు తీసుకొని, వారు ఎన్నికలలో ఇచ్చిన హామీలైన నవరత్నాలకు వాడుకున్నారు. పోనీ బోర్డులోని సభ్యులకు ఏమైనా క్లైములకు నిధులు చెల్లించకుండా భవన నిర్మాణ కార్మికులకు ఎవరికి బోర్డు ద్వారా నిధులు ఇవ్వకుండి అన్ని నేను చూసుకుంటాను అంటూ ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సంక్షేమ బోర్డు పున ప్రారంభించడానికి చొరవ చూపాలని అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ కూటమి ప్రభుత్వం పెడచెవిన పెట్టడం జరిగిందన్నారు. మంత్రులను అధికారులను కలిసినప్పటికీ సంక్షేమ బోర్డుపై ఒక కమిటీ వేసి నిర్ణయం తీసుకుంటాము అని చెబుతున్నారు తప్ప ఏ కమిటీ వేయకపోగా సంక్షేమ బోర్డుపై మాట్లాడకపోవడం చాలా బాధాకర మన్నారు. మన పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, కేరళ, పాండిచ్చేరి, మహారాష్ట్ర రాష్ట్రాల ప్రభుత్వాలు చాలా అద్భుతంగా సంక్షేమ బోర్డులు నిర్వహిస్తున్నారు. మన రాష్ట్రంలో సంక్షేమ బోర్డు భవన నిర్మాణ కార్మికులకు ఎటు వంటి సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదని వారు వాపోయా రు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వెంటనే భవ నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునః ప్రారం భించాలని వారు డిమాండ్ చేశారు. నిరాహారదీక్షలో కూర్చున్న వారిలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి లింగన్న, జిల్లా అధ్యక్షుడు బి.రామాంజనేయులు, జిల్లా డిప్యూటీ సెక్రటరీ శ్రీరాములు, జిల్లా ఆఫీస్ బేరర్స్ పీరయ్య, నాగేశ్వర రావు, మస్తాన్, బుజ్జి, హనుమంతు,రామలింగ, నరసింహ, బుజ్జి, బాలగంగన్న, రవి, హుస్సేన్, దేవల, మల్లికార్జున, బాలాజీ పాల్గొన్నారు.

గోకులాలను పరిశీలించిన ఏపీవో

విశాలాంధ్ర- రామాపురం: మండలంలోని 13 గ్రామపంచాయతీలో నిర్మాణంలో ఉన్న గోకులాలను ఏపీవో పెంచలయ్య ఈసీ శివయ్యలు సిబ్బందితో కలిసి సోమవారము నల్లగుట్టపల్లి. శుద్ధ మల్ల ఏపీవో పరిశీలిం చగా కుమ్మర పల్లె.బండపల్లి. గ్రామాలను ఈసీ శివయ్య వాటిని పరిశీలించ మన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి నిధులు ద్వారా మండలంలో 74 గోకులాలను మంజూరయ్యాయని అందులో 39 పూర్తి కాక మిగిలిన వాటిలో 14 బేస్ మట్టడం లెవెల్ 16 రూఫులేవల్‌లో ఉన్నట్లు తెలిపారు. ఒక్కొక్క గోకులానికి 2.30 లక్షల రూపాయలతో రైతులకు మంజూరు చేశామన్నారు. అన్ని త్వరగా పూర్తి చేయాలని రైతులకు చెప్పినట్లు తెలిపారు.

ఎన్డీయే పాలనలోనే ఆర్యవైశ్యులకు పెద్దపీఠ

విశాలాంధ్ర-వేంపల్లి: గత ప్రభుత్వ హయాం లో విస్మరించిన ఆర్యవైశ్యులకు ఎన్డీయే పాలన పెద్దపీఠ వేసిందని ఆర్యవైశ్య కార్పొరే షన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన కె వెంకట సుబ్బయ్యను విజయవాడలో భాజా పా వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్య వైశ్యులను విస్మరించిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ చేసి మాట నిలబెట్టుకున్న దన్నారు. సమాజసేవకు మారు పేరు ఆర్య వైశ్యులని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజ పా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్.నరేష్ కుమార్, గాడి భాస్కర్, శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి) నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో లక్కిరెడ్డిపల్లి టిడిపి మండల నాయకులు యనమల మదనమోహన్, మాజీ ఏపీఐఐసి చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డిలతో కలిసి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేన ల్లుడు మౌర్య రెడ్డి అతిథిగా పాల్గొని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా క్రీడ నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరిం చారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ పోటీలను మౌర్య రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహద పడతాయన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ మంచి ప్రతిభను కనబరచాలన్నారు. మండలం వ్యాప్తంగా ఉన్న యువత ఈ క్రికెట్ క్రీడా పోటీలను సద్వి నియోగం చేసుకొని మండల స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని వారు లక్కిరెడ్డిపల్లి టిడిపి మండల నాయకులు యనమల మదన్మోహన్ ఆకాంక్షించారు.క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహు మతిగా రూ.30,000 రెండవ బహుమతిగా రూ.15,000 క్యాష్ మనీ ఇవ్వనున్నట్లు క్రికెట్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్రీడాకారులు యువత పాల్గొన్నారు.

మిట్స్ విద్యార్థులకు మెరిట్-కమ్-నీడ్ బేస్డ్ స్కాలర్షిప్ అందజేత

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నందు ఏం.సి.ఏ విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల కోసం హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ పరివర్తన్ యొక్క ఈ సి ఎస్ ఎస్ ప్రోగ్రామ్ మెరిట్-కమ్-నీడ్ బేస్డ్ స్కాలర్షిప్ లు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. దొడ్ల దీప్త, నాదెండ్ల గిరి, బి సహిత మరియు కంసల సంధ్యా రాణిలకు ఈ స్కాలర్షిప్‌లు లభించి నట్లు వీరికి ఒక్కక్కరికి 35000 వేల రూపాయలు అందజేసినట్లు ఆయన అన్నారు. విద్యార్థుల మెరిట్ ను పరిగణలోకి తీసుకొని ఈ స్కాలర్షిప్ లు అందజేసినట్లు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, మోలాలి తదితరులు అభినందనలు తెలియజేసారు.

యానాదులం అనాధలు అయ్యాంఆదుకోండి

విశాలాంధ్ర-రామసముద్రం : యానాదులం ప్రభుత్వాలు మారిన మా తలరాతలు మారలేదు అనాధలుగా మారాం ఆదుకోండి అంటూ సోమవారం మండలంలోని అరికెల పంచాయితీ గోసువారి పల్లి వద్ద ఉన్న యానాదుల కాలనీవాసు తహసిల్దార్ నిర్మలాదేవికి విజ్ఞప్తి చేశారు ఈ సందర్బంగా వీరు మాట్లాడుతూ తమకు ఇల్లు లేవని మౌలిక వసతులు ఏమీ లేవని వాపోయారు అలాగే 23 సర్వే నెంబర్లు రెండు ఎకరాల 70 సెంట్లు ప్రభుత్వ భూమి ఉందని తమకు ఆఖరి మజిలీకి స్మశాన వాటిక లేదని కన్నీటి పర్యంతమయ్యారు తమను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు

సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపిడివో

విశాలాంధ్ర - ముద్దనూరు : ముద్దనూరు 1,2 సచివాలయాలను ఎంపీడీఓ ముకుంద రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా హాజరు పట్టీలను పరిశీలించి ఆలస్యంగా హాజరు నమోదుచేసిన సిబ్బందికి మెమో జారిచేయవలసిందిగా కార్యదర్శి నరసింహులును ఆదేశించారు. సమయపాలన పాటించాలని, అందుబాటులో వుంటూ ప్రజలకు కావలసిన పనులు సత్వరమే పూర్తి చెయ్యాలని సూచించారు. తర్వాత సచివాలయాల పరిధిలో జరుగుతున్న సర్వేలపైన సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరసింహులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రీ సర్వేపై రైతులతో కలసి అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - ఖాజీపేట : ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని రావులపల్లె పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పంచాయతీ పరిధిలో గల రావులపల్లె, కుమ్మరావులపల్లె, పాటిమీద పల్లె గ్రామాలలో తెలుగుదేశం పార్టీ మండల మండల నాయకుడు గంగవరం ఆదినారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, దాసరి శ్రీనివాసుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి గ్రామస్తులతో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే అధికారి మురళీకృష్ణ, సచివాలయం సర్వే అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

పల్లెల్లో కనిపించని సంక్రాంతి..!

పల్లె సీమల్లో కనిపించని హడావిడి -కనిపించని గంగిరెద్దుల సందడి
హరిదాసుల మువ్వల గజ్జల సవ్వడి ఎక్కడ? -లోగిళ్ళ ముందు రంగవల్లులేవి

విశాలాంధ్ర-గాలివీడు : రంగురంగుల హరివిల్లులతో తీర్చిదిద్దిన లోగిళ్లు, పసుపు కుంకుమలు వేసిన గొబ్బెమ్మలు, భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనలు, పిండి వంటల ఘుమఘుమలు, ఎటు చూసినా పతంగులు, కొత్త అల్లుళ్లు.. సంక్రాంతి వచ్చిందంటే ఆ సందడే వేరు. కానీ పాశ్చాత్య ధోరణి వెంట పాకులాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను మర్చిపోతున్నాం. నేటి తరం.. గంగిరెద్దులు, హరిదాసులు అంటే.. అవేమిటీ? అనే అడిగే పరిస్థితికి మనమొచ్చాం.. ఒక్క సారి మనమేం మర్చిపోతున్నామో గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.. సంక్రాంతి వచ్చిందంటే చాలు. పది రోజుల ముందు నుంచే గంగిరెద్దుల నాట్యాలు, హరిదాసుల సంకీర్తనలు, ఇళ్ల ముంగిట రంగవల్లులు, వాటి మధ్య గొబ్బెమ్మలు..వెరసి పచ్చటి పల్లెల్లో సంబురం వెల్లివిరుస్తుండేది. వేర్వేరు ప్రాంతాల్లోని బంధువులందరూ ఒక్క చోటకు చేరి ఆనందంగా గడిపేవారు. ఇదంతా ఒకప్పటి మాట. కాలానుగుణంగా పెను మార్పులు చోటుచేసు కున్నాయి. ఆధునిక యుగంలో, హడావుడి జీవనంలో సంస్కృతి, సంప్రదాయాలు ఆదరణ కోల్పోతున్నాయి.

నాటి సంబరాలేవి?

సంక్రాతి సమీపిస్తున్నా నేడు పల్లెల్లో గంగిరెద్దులు కనిపించడం లేదు. హరిదాసుల సంకీర్తనలు వినిపించడం లేదు. పాశ్చాత్య యుగంలో వీరికి ఆదరణ లేకపోవడం ఒక కారణమైతే, ఆయా జాతుల వారు కులవృత్తులను మానుకోవడం మరో ప్రధాన కారణంగా చెప్పవచ్చు. దీంతో సంక్రాతి సందర్భంగా పల్లెల్లో కనిపించాల్సిన సంబరం దూరమవుతోంది. బంధువుల మధ్య ఆప్యాయతలు దూరమవు తున్నాయి. అందరూ సెల్ఫోన్లలో కబుర్లు, ఇంటర్నెట్, వాట్సప్ చాటింగ్లకే పరిమితమవుతున్నారు.

మూడు రోజుల సంక్రాంతి నామ మాత్రమే

సంక్రాంతిని మూడు రోజులు చేసుకుంటారు. మొదటి రోజు భోగి, రెండో రోజు సంక్రాంతి, మూడో రోజు కనుమ. మొదటి రోజు భోగి మంటలు వేస్తారు. నవధాన్యాలు, రేగుపండ్లతో స్నానాలు చేస్తారు. నువ్వులు, పెసళ్లు కలిపిన పులగం తింటారు. సంక్రాంతి నాడు దేవునికి నైవేద్యం పెడతారు. సోదరీమణుల దీవెనలు, గారెల వంటకాలు సరేసరి. కనుమ రోజున పశువులను అందంగా అలంకరించి పూజిస్తారు.

కనుమరుగవుతున్న సంక్రాంతి హడావిడి

రెండు దశాబ్దాల ముందు వరకు సంక్రాంతి వచ్చిందంటే పది రోజుల ముందు నుంచే పల్లెల్లో బంధుమిత్రులతో హడావుడి ఉండేది. ఎద్దుల కొమ్ములకు రంగులు వేసి, గ్రామంలో పందెపు బండలు లాగించేవాళ్లం. గంగిరెద్దులోళ్ల పొగడ్తలు, హరిదాసుల కీర్తనలతో గ్రామాలన్నీ సందడిగా ఉండేవి. సంప్రదాయాన్ని ముందు తరాలకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతో ఉంది. సంక్రాంతి పండగంటే పిండి వంటలు, మాంసాహారాలు మాత్రమే తెలుసు. కొత్త దుస్తులు వేసుకుంటాం. హరిదాసుల పాటలు, గంగిరెద్దుల నాట్యాలు విన్నాం.. కానీ చూసిన సందర్భాలు లేవు. ఇవన్నీ ఇంటర్నెట్లో చూస్తున్నాం. పండగకు పది రోజుల పాటు గ్రామాల్లో గడపడమంటే నేడు కుదరని పనిగా మారిందని మన పెద్దలు చెబుతున్నారు.

తోచిన ముగ్గులు వేస్తాం

సంక్రాంతికి తోచిన ముగ్గులు వేస్తాం. గొబ్బెమ్మలు అమ్మకే తెలుసు. పతంగులు ఆడే తీరికెక్కడిది. పిండి వంటలు కూడా చేయడం రాదు. హరిదాసుల సంగతే తెలియదు. అప్పుడప్పుడు గ్రామాల్లో గంగిరెద్దుల వాళ్లను చూసామంటూ నడి వయసు యువకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా సంక్రాంతికి పదిహేను రోజుల ముందు నుంచే పోటీలు పడి పెద్ద పెద్ద ముగ్గులు వేసేవాళ్లం. పండుగ మూడు రోజలు ప్రత్యేక ముగ్గులు సరేసరి. ఆవుపేడతో గొబ్బెమ్మలు పెట్టి, వాటిపై పసుపు కుంకుమలు చల్లేవాళ్లం. అనేక రకాల పిండి వంటలు చేసి కుటుంబ సభ్యులందరం కలిసి కబుర్లు చెప్పుకుంటూ ఆరగించేవాళ్లం. ఇలాంటి చక్కటి సాంప్రదాయ పరిస్థితులు నేడు ఎక్కడ కనిపించకపోవడంతో సంక్రాంతి సంబరాలు భవిష్యత్తులో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పలు పెద్దలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర మీడియా విభాగం
అడిషనల్ సెక్రటరీగా షేక్ మహమ్మద్ రఫీ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రాష్ట్ర మీడియా మరియు జర్నలిజం విభాగాలకు రాష్ట్ర అధ్యక్షులుగా పాటుకూరి నరేష్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జెరిపిటి వీరాంజనేయులు, రాష్ట్ర మీడియా విభాగం అడిషనల్ సెక్రటరీ -1 షేక్ మహమ్మద్ రఫీ లను నియమిస్తూ నియామక ఉత్తర్వులను ప్రజా సంకల్ప వేదిక అధ్యక్షులు మదిరే రంగసాయి రెడ్డి అందజేశారు. ఆదివారం గుంటూరు జిల్లా పరిషత్ సభా భవనంలో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహెూత్సవ సందర్భంగా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మధిరె రంగసాయిరెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని 8 విభాగాల్లో రాష్ట్ర అధ్యక్షులు , కార్యవర్గ సభ్యులను నియమించారు. అలాగే ఆయా శాఖల కు సంబంధించి కార్యవర్గ సభ్యులను నియమించి పత్రాలను అందజేశారు . వీరి పదవి కాలం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని ఆయన ధ్రువీకరించారు. ప్రజా సంకల్ప వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు సీనియర్ అడ్వకేట్ మదిరే రంగసాయి రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులకు సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు.

కువైట్ ప్రవాసాంద్ర రెడ్డి అసోసియేషన్ నిర్వహించిన
సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: కువైట్ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో ప్రవాసాంధ్ర రెడ్డిస్ అసోసియేషన్ నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి మొట్టమొదటిసారి వేలాది మంది తరలి రావడం ఓ అద్భుతం అని అధ్యక్షులు నాయిని నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రగిరి నియోజకవర్గ వైస్సార్సీపీ మాజీ శాసన సభ్యులు, వైస్సాసీపీ ప్రధాన కార్యదర్శి మరియు అనుబంధ విభాగాల ఇన్చార్జ్ డా. చెవిరెడ్డి భాస్కరరెడ్డి హాజరై మాట్లాడుతూకువైట్ దేశంలో ఉన్న జనావాస ప్రాంతం నుండి దాదాపు 100 కిలోమీటర్లకు పైగా దూరం మొన్న ఎడారి ప్రాంతంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్ని వేలమంది హాజరవ్వడం, ఇలా పరాయి దేశంలో మన తెలుగువారితో కలిసి ముందుగానే సంక్రాంతి పండుగ జరుపుకోవడం తనకి ఎంతో సంతోషకరంగా ఉందని ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టినందుకు, తనను ఆహ్వానించినందుకుగాను ప్రవాసాంధ్ర రెడ్డీస్ అసోసియేషన్ కువైట్ అధ్యక్షులు నాయిని మహేశ్వర్ రెడ్డి కి, గౌరవ అధ్యక్షులు ఉమ్మడి వెంకటసుబ్బారెడ్డి కి బోర్డు సభ్యులందరికీ డా.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కువైట్ వై.ఎస్.ఆర్.సి.పి కన్వీనర్ మమ్మడి బాలిరెడ్డి, సిద్దవాటం జడ్పిటిసి రమణా రెడ్డి లతో పాటు కొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి, మన్నూరు చంద్రశేఖర్ రెడ్డి, దరిశా రవి కిరణ్ కుమార్ రెడ్డి, పల్లి సుబ్బరామిరెడ్డి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తాగునీటికి తీవ్ర ఇబ్బందులు

విశాలాంధ్ర- మదనపల్లె : ఏడాదిగా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పట్టణంలోని ఎస్బీఐ కాలనీ 2, 3రోడ్లలో నివాసముంటున్న మహిళలు వాపోయారు. ఈ మేరకు సోమవారం వారు సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ను కలిసి సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్బీఐ కాలనీ 2, 3 రోడ్లలో నివాసం ఉంటున్న తమకు ఏడాదిగా తీవ్ర తాగునీటి కష్టాలు ఎదురయ్యాయన్నారు. నీళ్లు వదిలే ద్వారక, చక్రపాణిరెడ్డిలను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, చైర్మన్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా సమస్య పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారానికి రూ.700 చొప్పున ట్యాంకు నీళ్లు కొనుగోలు చేయాల్సి వస్తోందని, సకాలంలో తాము ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లిస్తున్నా మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తూ సమస్యలు సృష్టిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ కు విన్నవించామని విచారించి న్యాయం చేస్తామని సబ్ కలెక్టర్ తెలిపార న్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తమ ప్రాంతంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. సబ్ కలెక్టర్ ను కలిసిన వారిలో ఎస్బీఐ కాలని అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆదిరెడ్డి, నాగరాజు, హేమ ప్రకాష్, హసీనా బేగం, సునీత, కళావతి, విజయ, శారద, మంజుల, చంద్రమ్మ, శోభ, తులసి ఉన్నారు.

పదేళ్లుగా రోడ్లు కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం

సబ్ కలెక్టర్ కు తురకపల్లె గ్రామస్తుల వినతి

విశాలాంధ్ర- మదనపల్లె : పదేళ్లుగా మా గ్రామంలో రోడ్లు, మురికినీటి కాలవలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మదనపల్లె మండలం, పోతబోలు పంచాయతీ, శానిటోరియం సమీపంలోని తురకపల్లి గ్రామస్తులు సోమవారం మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ కు విన్నవించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా తురకపల్లి కు చెందిన గ్రామస్తులు సబ్ కలెక్టర్ కార్యాలయంకు చేరుకుని తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ శానిటోరియం సమీపంలోని తురకపల్లె లోకల్ అథారిటీ పరిధిలోకి రావడంతో ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. సుమారు 500 పైగా కుటుంబాలు ఉన్న ఈ ప్రాంతంలో మురికినీటి కాలువలు లేకపోవడంతో తాగునీరు కలుషితమై, దోమలు వ్యాప్తి చెంది తరచూ రోగాల బారిన పడుతున్నామన్నారు. అదేవిధంగా సరైన రోడ్లు లేకపోవడంతో కాలనీలో నడవడానికి అవస్థలు పడాల్సి వస్తోందని, వర్షాకాలంలో రోడ్లు బురదమయం కావడంతో కిందపడి గాయాల పాలవుతున్నామని వాపోయారు. వీధిలైట్లు కూడా అంతంతమాత్రమే ఉండడంతో పాముల బెడద కూడా ఉందన్నారు. గతంలో పలుమార్లు ఎంపీడీవో, తహశీల్దార్ లను కలిసి సమస్యల ను విన్నవిస్తే లోకల్ అథారిటీ పరిధిలో ఉన్న కారణం చేత తాము ఏమి చేయాలేమని చెప్పారన్నారు. లోకల్ అథారిటీ చైర్మన్ గా ఉన్న సబ్ కలెక్టర్ స్పందించి తమను ఆదుకోవాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ మేరకు విచారణ చేసి తగు న్యాయం చేస్తామని సబ్ కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు.

వివాదాలకు తావు లేకుండా భూ రీ సర్వే

విశాలాంధ్ర-చెన్నూరు : ఎలాంటి వివాదాల లేకుండా భూ సర్వే నిర్వహించాలని సర్వే జిల్లా అధికారి మురళీ కృష్ణ అన్నారు. సోమవారం మండలము లోని శివాలపల్లె గ్రామంలో భూ రీసర్వేపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రీ సర్వే లో పైలెట్ ప్రాజెక్టుగా శివాల పల్లి గ్రామం ఎంపిక అయిందన్నారు. కావున అధికారులు భూ రీసర్వేని పక్కాగా నిర్వహించా లన్నారు. వివాదాలకు, ఆరోపణలకు ఆస్కారం లేకుండా సర్వే నిర్వహించాలన్నారు. ప్రతి రైతు సంతృప్తి చెందేలా సర్వే ఉండాలని ఆయన సూచించారు. తాసిల్దార్ సరస్వతి మాట్లాడుతూ భూ సర్వే పై ఈనెల 9న రైతులతో గ్రామసభ నిర్వహించడం జరుగుతుం దన్నారు. గ్రామసభలో రైతులకు రీ సర్వేపై అవగాహన కల్పిస్తామన్నారు. కావున గ్రామ సభకు రైతులు తప్పక హాజరుకావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో డిటి వెంకటరమణ, ఆర్ఐ కౌశిక్, మండల సర్వేయర్ సోమశేఖర్, వీఆర్వో వెంకటసుబ్బయ్య, విలేజ్ సర్వేయర్లు ఈశ్వర్, శివారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, తేజ, వీఆర్ఏలు రైతులు పాల్గొన్నారు.

కలశం ఆకారంలో రాములోరి కళ్యాణ వేదిక

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండరాముని కళ్యాణ వేదిక కలిశ ఆకారంలో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది ఏప్రిల్ లో జరిగే శ్రీరామనవమి వేడుకలకు టిటిడి అధికారులు ఆలయంతో పాటు కలిశ ం ఆకారంలో కళ్యాణ వేదిక సర్వాంగ సుందరంగా సిద్ధం చేస్తున్నారు ప్రస్తుతం ఈ కళ్యాణ వేదిక ప్రాంగణం కోదండ రామునిఆలయ డ్రోన్ వీడియో ప్రజలను విశేషంగా ఆకర్షిస్తుంది

రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్‌కు

గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఆర్థిక సహకారం



విశాలాంధ్ర -రాజంపేట: స్థానిక మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ) సబ్జెక్టు నిపుణులతో తయారు చేసినటు వంటి పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను గీతాంజలి విద్యాసంస్థల అధినేత యస్.వి రమణ పదివేల విలువగల స్టడీ మెటీరియల్ రాజంపేట. పుల్లంపేట. పెనగలూరు. నందలూరు,చిట్వేల్ మండలాల అన్ని ఉన్నత పాఠశాలలకు ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ టి యు స్టడీ మెటీరియల్ చూశానని, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతో ఉచితంగా ఇవ్వాలనే సంకల్పంతో అందజేశానని అందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తోడ్పాటు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు టి.లక్ష్మీనారాయణ, ఎస్ టి యు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వై. సుబ్రహ్మణ్యం రాజు, కన్వీనర్ నరసింహ నాలుగు మండలాల ఎస్టియు నాయకులు పాల్గొన్నారు.

ఎస్సార్ఐటీలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శ్రీ రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎస్సార్ఐటీ) కళాశాలలో 10వ తేదిన సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తేదిన శుక్రవారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఎస్సార్ఐటీ విధ్యార్థిని, విధ్యార్థులచే ట్రెడిషనల్ డే-సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా రంగోలి, కోలాటం, ఉత్తమ వస్త్రాలంకరణ, పిండివంటలు, చెక్క భజన, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫోటోగ్రఫీ, చిత్రలేఖనం, బొంగరాలాట నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సంబరాలలో పాల్గొనే వారు అందరూ సంప్రదాయ దుస్తులు ధరించి రావాలని తెలిపారు.

జూనియర్ కళాశాలకు భోజనం ప్లేట్స్ వితరణ

విశాలాంధ్ర-నందలూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం కొరకు శ్రీ సౌమ్యనాథ ఫిల్లింగ్ స్టేషన్ అధినేత ఉప్పు శెట్టి సుధీర్ 120 స్టీల్ భోజనం ప్లేట్లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో భాగంగా దాత ఉప్పు శెట్టి సుధీర్ విద్యార్థుల కోసం ప్లేట్లు అందించడం అభినందనీయమని అన్నారు. ఇవి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం దాతను ప్రిన్సిపల్, అధ్యాపకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఒంగిన రోడ్డు - పొంచి ఉన్న ప్రమాదం



విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ గొల్లపల్లి కి వెళ్లే దారిలోని కాలువ తూము వద్ద రోడ్డు విరిగి కాలువలోకి పడిపోవడంతో పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆ ప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ దారిలో వెళ్లే వాహనాలకు, స్కూల్ బస్సులకు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పంట నమోదు త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురంలోని రైతు సేవా కేంద్రం-2 నందు సోమవారం మండల వ్యవసాయ అధికారి రామాంజనేయ రెడ్డి రైతు సేవా కేంద్రాల ఇంచార్జ్‌లతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తమ పంటను నమోదు చేసుకోవాలని, అదేవిధంగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని, ఈ పంట నమోదు ఆధారంగానే పంటల భీమా, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు పథకాలకు అర్హత ఉంటుందని తెలియజేశారు. ప్రతి రైతు సేవా కేంద్రం నందు రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పంట కోత ప్రయోగాలకు సంబంధించిన ఫారం-1 త్వరగా పూర్తి చేసి సిపిఓ కార్యాలయానికి పంపాలని ఆయన తెలియజేశారు.

అనారోగ్య పింఛన్‌ల ధృవీకరణ

విశాలాంధ్ర-కొండాపురం: అనారోగ్యంతో నడవలేని స్థితితో మంచానికే పరిమితమైన వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెలకు రూ.15వేల చొప్పున పింఛన్ అందజేస్తుంది. కానీ ఇందులో అనర్హులు ఎక్కువగా పింఛన్ పొందుతున్నారని ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు చేరాయి. దీనితో ప్రభుత్వం అలాంటి పింఛన్‌లను పూర్తిగా పరిశీలించాలని నిర్ణయించి ప్రభుత్వ వైద్యులచే బృందాలను ఏర్పాటుచేసింది. ఈ బృందం మండలంలో 15000రూపాయలు అందుకుంటున్న 33పింఛన్ లబ్దిదారుల ఇళ్ల వద్దకు ఈ నెల 27, 28వ తేదీలలో వెళ్లి పూర్తి స్థాయిలో పరీక్షలు చేసి నివేదిక అందజేస్తారని మండల అభివృద్ధి అధికారి నాగ ప్రసాద్ పేర్కొన్నారు. వీరందరికి ముందుగానే నోటీసులు అందజేస్తామని కేటాయించిన తేదీలలో ఖచ్చితంగా అందుబాటులో ఉండాలని సూచించారు. వీరితో పాటే మిగతా వికలాంగుల పింఛన్‌లు పొందే వారికి కూడ ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అక్కడికే వెళ్లి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుందని ఆ వివరాలు పూర్తిగా తెలియజేస్తామని పేర్కొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లపై విచారణ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలంలో సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పై అధికారులు విచారణ చేపట్టారు. ప్రభుత్వం అధి కారంలోకి రాగానే మంచానికి పరిమితమైన వారికి 15,000/- పెంచింది. వీటిపై కడప రిమ్స్ ఆసుపత్రి ప్రొఫెసర్ ఆనంద్ మనోహర్, పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు

నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : నియోజకవర్గ వాలీబాల్ పోటీలు భారత ప్రభుత్వం,క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ కేంద్రం కడప శాఖ మరియు అమ్మ సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని మైదుకూరు నియోజకవర్గ (మైదుకూరు,ఖాజీపేట,చాపాడు,దువ్వూరు, బ్రహ్మంగారిమఠం మండలం) స్థాయిలో వాలీబాల్ పోటీలు 08 జనవరి 2025 తేదీ బుధవారం నాడు మేధా డిఫెన్స్ అకాడమీ క్రీడ మైదానం మైదుకూరు నందు జరుగునున్నయనిఈ వాలీబాల్ పోటీలను పోటీల నందు 15 – 29 సంవత్సరాల లోపు వారు అర్హులు పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫీతో పాటు క్యాష్ ప్రైస్ ఇవ్వబడును అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి భారత ప్రభుత్వం వారి సర్టిఫికెట్స్ ప్రధానం చేయ బడునని నెహ్రూ కేంద్ర అధికారి మణికంఠ గారు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో పాల్గొనదలచిన వారు 8520001065 నంబర్ కు ఫోన్ చేసి వారి టీం పేరును నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

ముగిసిన రెవెన్యూ గ్రామసభలు

విశాలాంధ్ర–బ్రహ్మంగారి మఠం : మండలంలోని 14 సచివాల యాలు 20 గ్రామాలలో జరిగిన రెవె న్యూ గ్రామసభలు విజయవంతంగా ముగిశాయి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ గ్రామ సభల ద్వారా ప్రజల నుండి వచ్చిన అర్జీలు 528 వచ్చినట్లు త్వరలోనే సమస్యలు పరిష్క రించే విధంగా చూస్తామని బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్, దామోదర్ రెడ్డి పేర్కొన్నారు అందులో భాగంగానే తోట్లపల్లి పంచాయతీలో సచివాలయం రెవెన్యూ గ్రామ సభలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్ష్మీ దేవి కలిసి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షు లు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు యత్తపు, ఈశ్వర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, కలసి రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు రైతుల రైతుల నుండి అర్జీలు స్వీకరించి త్వరలో పరిష్కారానికి శ్రీకారం చూస్తామని తాహశీల్దార్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బద్వేల్ ఆర్డిఓ, చంద్రమోహన్ వారి దృష్టికి సమస్యలు పరిష్కరించేందుకు వారు ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, సాంబశివారెడ్డి ఎంపీటీసీ సభ్యులు, భర్త ఓబుల్ రెడ్డి రెవెన్యూ సర్వే దేవరాజ్,సిబ్బంది, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

నూతన డైరీ న్యాయవాదులకు ఎంతో ఉపయోగం

విశాలాంధ్ర –రాజంపేట: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర శాఖ రూపొందించిన 2025 డైరీ న్యాయ వాదులకు, పోలీసులకు, కోర్టు సిబ్బందికి, న్యాయ వాదుల గుమాస్తాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, కోర్టు వాయిదాలు పోస్టింగ్ వేయడానికి ఉపకరిస్తుందని ఐఏఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి .సురేష్ కుమార్ తెలిపారు. సోమవారం రాజంపేట బార్ అసోసియేషన్ ఆఫీసు నందు నూతన డైరీలు మరియు క్యాలెండర్లు, ఆవిష్కరణ కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నూతన డైరీలను మరియు క్యాలెండర్లను రాజంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ నాసరుద్దీన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మానికి స్థానిక ఐఏఎస్ అధ్యక్షులు ఎస్ ముజఫర్ అహ్మద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక న్యాయవాదులు గిరి చంద్రారెడ్డి,చంద్రమోహన్ రెడ్డి రమణ, రమేష్ నాయుడు, నరసింహులు, ప్రభాకర్ రావు, వెంకటసుబ్బయ్య కత్తి సుబ్బరాయుడు, చింతల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి ఫలితాలు రావాలి: కలెక్టర్

విశాలాంధ్ర–రాయచోటి: జిల్లాలో నైపుణ్య శిక్షణ ద్వారా ఉత్తమమైన ఉపాధి ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నందలి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి స్కిల్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో భాగంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి దాసరి నాగార్జున, కమిటీ సభ్యులందరూ జిల్లాలో నైపుణ్య శిక్షణల గురించి వారి వారి అభిప్రాయాలను కలెక్టర్కు వివ రించారు. అలాగే రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ ద్వారా సంకల్ప స్కీం ద్వారా జిల్లాలో చేపట్టాల్సిన నైపుణ్య కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులందరికీ వివరిం చడం జరిగినది. ఈ సందర్భంగా భవిష్యత్తు కార్యక్ర మం గురించి కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశంలో చర్చించడం జరిగినది. అనంతరం వివిధ అంశాల్లో తగు సూచనలు జారీ చేశారు. సమా వేశంలో పిఎం ఇంటర్న్షిప్ కరపత్ర మును కలెక్టర్, జేసీ ఆవిష్కరిం చారు. ఈ సమావే శంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ, మెప్మా పీడిలు, జెడి అగ్రికల్చర్, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్, లీడ్ బ్యాంకు మేనేజర్, రాయచోటి మున్సిపల్ కమిషనర్, కమిటీ సభ్యులు, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ మన బాధ్యత

విశాలాంధ్ర–రాయచోటి రూరల్ : మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు షారుక్ షిబ్లి ఇతర (ఇస్లామిక్ పండితులు) మౌల్వీలు మౌలానా హుస్సేన్, అడ్వకేట్ సలీం, మాసపత్రిక ఎడిటర్ నాసర్ భాష లతో కలిసి సోమవారం విజయవాడ నుండి చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో 'జమియత్ ఉలమా–ఎ–హింద్' మహమూద్ మదిని గ్రూప్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగే మౌల్వీ ల సమా వేశానికి హాజరవడానికి ఆయన వెళ్తూ దారి మార్గంలో ఉన్న రాయచోటి పీలేరు బైపాస్ సర్కిల్ వద్ద ఉన్న చాయ్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫారుక్ షిబ్లి మాట్లా డుతూ జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా అదే రోజు విజయవాడలో 'రాజ్యాంగ పరిరక్షణ–మన బాధ్యత' అనే అంశం పై ఒక సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సభకు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి సంస్థ ఏర్పాటు చేసి 5 సంవత్సరాలు దాటి 6వ సంవత్సరములో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 83 కమిటీల సభ్యులను గౌరవంగా కలిసి సభకు ఆహ్వానించడానికి రాయచోటికి వచ్చానన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్ హెచ్ పి ఎస్ రాష్ట్ర విడియా చైర్మన్ అన్వర్, మాజీ మండల అధ్యక్షుడు ఆదర్ భాష, ఖాదర్ హుస్సేన్, అమానుల్లా డీలర్ ఎజాస్, మార్కెట్ కాంట్రాక్టర్ ఇర్షాద్, ఎం హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మస్తాన్, రాష్ట్ర కార్యదర్శి సాగీర్, జిల్లా అధ్యక్షుడు ఖాదర్ భాష, జిల్లా ఉపాధ్యక్షుడు అష్రఫ్, పట్టణ అధ్యక్షుడు అమేజాన్, ఇమ్రాన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

తమ శ్వాస గ్రామాభివృద్ధి

సొంత నిధులను ఖర్చు చేస్తున్నాం– పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి కృషి
టీడీపీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్

విశాలాంధ్ర–యర్రగుంట్ల : మండల పరిధిలోని పొట్లదుర్తి గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయా నికి సంబం ధించి ప్రహరీగోడ నిర్మాణ విషయంలో వివాదం సద్దుమనిగిన నేపథ్యంలో సోమ వారం తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి విలేకరుల తో మాట్లాడారు. తమ శ్వాస అంతా గ్రామాభివృద్ధేనని అందుకు అను గుణంగా పనిచేస్తున్నట్లు సురేష్ నాయుడు పేర్కొన్నారు. దశాబ్దాలుగా తమ సొంత నిధులను సైతం వెచ్చించి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం జరిగిందని గుర్తుచేశారు. ఈ కారణంగానే గ్రామ పంచాయతీకి అవార్డులు సైతం దక్కాయని వివరించారు. పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధిలో భాగం గానే ప్రహరీ నిర్మించతలపెట్టామని ఆయన తెలిపారు. పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో గ్రామంలోని అన్ని వర్గాలతో చర్చించిన పిదప దాతల సహకారంతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఆలయ పరిసరాల్లోని స్థలం కబ్జాకు గురికాకుండా ప్రహరీ నిర్మించాలని భావించామన్నారు. ఆ మేరకు పార్లమెంటు సభ్యులు రమేష్నాయుడు రూ.96 లక్షలు విడుదల చేయం చారని వివరించారు. అయితే గ్రామం లోని పలువురు అభ్యంతరం చెప్పడంతో అధికారులు ఇక్కడికి చేరుకొని పరిశీ లించారని తెలిపారు. ప్రహరీ నిర్మాణం పనులకు అభ్యంతరం చెప్పరాదని అధికారు లు సూచించారని తెలిపారు. దీంతో ప్రహరీ నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. తాను ఆలయ కార్యనిర్వాహ కునిగా గత 17 సంవత్స రాలుగా ధూపదీప నైవేద్యాలకు సొంత నిధులను ఖర్చు చేస్తున్నానని తెలిపారు. ఆలయంలోని హుండీని గ్రామ పెద్దల సమక్షంలోనే తెరుస్తున్నామని గుర్తుచేశారు. ప్రహరీ నిర్మాణానికి అభ్యంతరం చెప్పినవారు కూడా మనసు మార్చుకొని అభివృద్ధికి సహకరిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.తమ చివరి శ్వాస వరకు గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా సురేష్నాయుడు ప్రకటించారు.

ఘర్షణలో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర–నందలూరు: మండలం లోని నందలూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం క్రికెట్ ఆటలో తలెత్తిన వివా దం యువకుల మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణలో కరిముల్లా అనే వ్యక్తికి గాయాలు కావడంతో కడప రిమ్స్కు తరలించారు. ఈ సంఘటనపై దాడికి పాల్పడ్డ వారిని అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అప్పుల బాధ తాళలేక వ్యక్తి మృతి

విశాలాంధ్ర – ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం గంగ పేరు గ్రామం చెందిన దుళసుబ్బారెడ్డి(57) అప్పుల బాధ లేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్ఐ శివప్రసాద్ తెలిపారు శనివారం 9 గంటల ప్రాంతంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు చికిత్స నిమిత్తం కడప రిమ్స్ తరలించగా సోమవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు ఎస్ఐ చెప్పారు . ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

రూ.50లక్షల నిధులు నీటిపాలు

విశాలాంధ్ర–నందలూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండలానికి ఒక పార్కు ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో నిధులను కేటాయించడం జరిగింది. పార్కులను ప్రజల కు అందుబాటులో నిర్మించవలసిన బాధ్యత మండల అధికారులపై ఉన్నప్పటికీ కాంట్రా క్టు మాయజాలంతో కన్యకా చెరువులో 50 లక్షల నిధులతో విలువైన పార్కును నిర్మిస్తూ ఉండడం ప్రజలను విస్మయానికి గురిచేస్తుం ది. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుని మండలా నికి రావడంలో మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి ప్రస్తుత మండల అధ్యక్షుడు మేడా విజయ భాస్కర్ రెడ్డిలు ఎంత కృషిచేసి తీసుకువచ్చినప్పటికీ, స్థల సేకరణలో కొంచెం గందరగోళం ఏర్పడడంతో వచ్చి నటువంటి పార్క్ ను మధ్యలోనే నిలిపివేశా రు. అనంతరం ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పార్టీలోని కొంతమంది నాయకులు మండలంలోని అధికారుల పైన ఒత్తిడి తీసుకువచ్చి చెరువు లో పార్కును నిర్మించేందుకు వారి అనుమ తులు తీసుకొని పనులు ప్రారంభించారు. ప్రజల కోసం ఏర్పాటు చేసే ఈ పార్కు సుమారు రూ.50 లక్షల విలువతో రాష్ట్రం ప్రభుత్వం విడుదల చేసింది. కానీ నేడు నిర్మిస్తున్న ఈ పార్కు కన్యకా చెరువు నిండడంతో పార్కు కూడా నీటిలో మునిగిపోయి ఉంది దీన్ని చూసిన ప్రజలు రూ.50 లక్షలు నిధులు నీటి పాలు అయ్యాయని ఎద్దేవా చేస్తున్నారు.

బిటెక్ విద్యార్థిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే, వైస్ ఎంపిపి

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : మండలం రెడ్డివారి పల్లి గ్రామపంచాయితీ పరిధి లోని కెసి అగ్రహారం కు చెందిన వైసిపి విద్యార్థి నాయ కులు యువకులు బిటెక్ విద్యార్థి పెద్దిరెడ్డి తులసిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి తులసిరెడ్డికి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా అభినందించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి కళాశాలకు, తల్లిదండ్రులకు, స్నేహితులకు,వైసిపి పార్టీకి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు.యువ విద్యార్థి నాయకులుగా ఎదిగి పార్టీకి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యాక్టివిటీ కార్యదర్శి ముద్దలూరు సుబ్బరామరాజు, కొండూరు సుదర్శన్ రాజు, సిహెచ్ రమేష్ బాబు, ఆర్వీ రమణ, బండారు మల్లిఖార్జున,మాజీ జెడ్పిటిసి పాలెపు శ్రీనివాసులు,డివి రమణ, దామర్ల శిద్దయ్య, గౌతంరెడ్డి, వైఎస్ కరీముల్లా, ఫారూఖ్, కంచర్ల రమణారెడ్డి, పెద్దిరెడ్డి శ్రీని వాస్ రెడ్డి,జెసిబి ఈశ్వర్ రెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి,ఓర్స్ శ్రీరాములు,మల్లు నరసింహారెడ్డి, పర్వీన్ తదితరులు పెద్దిరెడ్డి తులసిరెడ్డిని హృదయ పూర్వకంగా అబినందించారు.

ఆస్తికోసం తమ్ముడిపై హత్యాయత్నం

విశాలాంధ్ర- మదనపల్లె : ఆస్తి కోసం తమ్ముడు పై అన్న అత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆది వారం రాత్రి నిమ్మనపల్లి మండలంలో జరిగింది. బాధితుడు పోలీసులకిచ్చిన వివరాల మేరకు.. మండలంలోని ఈ ఎర్రప్పగారి పల్లి చెందిన చెంద్రాయుడికి శంకర (45) గుర్రప్ప అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరికి ఐదున్నర ఎకరా పొలం ఉంది. గతంలోనే తండ్రి అన్నదమ్ములి ద్దరికీ చెరు రెండు ఎకరాలు చొప్పున భూమిని భాగాలు పంచి రాసిచ్చాడు. ఒకటిన్నర ఎకరా పొలాన్ని తన పేరు ఉంచుకున్నాడు. అయితే తన ఆర్థిక సమస్యల దృష్ట్యా భూమిని విక్రయించే ప్రయత్నం లో ఉండగా కోడలు శంకర భార్య స్వర్ణ ఆ భూమిని కొనుగోలు చేసింది. దీంతో సదరు భూమిని ఆమె పేరు పట్టా చేయించాడు. అయితే తండ్రి చేత అదనంగా భూమి రాయించుకున్నావని, తమ్ముడితో గొడవకు దిగిన గుర్రప్ప తన వాటా ఇవ్వాలని ఘర్షణ పడ్డాడు. ఈ క్రమంలో కొడవలితో దాడి చేసి తమ్ముడు శంకర పై హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితున్ని కుటుంబ సభ్యులు మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆసుపత్రిలో చేర్చి చికిత్సలు అందిస్తున్నారు. సోమవారం నిమ్మనపల్లె పోలీస్ సిబ్బంది ఆసుపత్రికి చేరుకొని బాధితున్ని కలిసి వివరాలు తీసుకొని కేసు నమోదు చేశారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-గాలివీడు : యువతలో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల లోని పేరంపల్లె క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొన డం వల్ల శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉంటారన్నారు. ఈ క్రీడలతో యువతకు మంచి భవిష్యత్తు కూడా ఉంటుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.30000, ద్వితీయ బహుమతి రూ.15000, తృతీయ బహుమతి రూ.5000 ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు డా.రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనువాసుల రాజు, టీడీపీ నాయకులు గీధర ధర్మారెడ్డి, కసిరెడ్డి వెంకటశివారెడ్డి, బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోసపోయిన ప్రయాణీకులు

విశాలాంధ్ర -కలికిరి: స్థానిక మండల కేంద్రంలో సోమవారం కలికిరి క్రాస్ రోడ్ బస్ స్టాప్ వద్ద కర్ణాటక నుండి తిరుమలకు మొక్కుబడిగా వెళుతున్న పాదచారులు విలేకరులతో మాట్లాడుతూ.. తాము గత నాలుగు రోజుల నుండి తిరుమల మొక్కుబడి కి పాదయాత్రలో భాగంగా నడుచుకొని వస్తూ ఉండగా వాయల్పాడు దగ్గరకు వచ్చే సరికి ఇద్దరు వృద్ధులకు కాలు నొప్పులు ఎక్కువ అయ్యాయని వారు ఒక ఆర్టీసీ బస్సును ఆపి వాయల్పాడు నుండి చింతపర్తి వరకు మాకు టికెట్ ఇవ్వమని కండక్టర్ను కోరగా ఆ బస్సు కండక్టర్ 250 రూపాయలు తీసుకొని ఐదు రూపాయలు వారికి ఇచ్చి టికెట్ కొట్టి వాళ్ళ చేత ఇచ్చి కలికిరిలో దింపేశారని, తీర ఆ ఇద్దరు వృద్ధులు కలికిరిలో దిగిన తర్వాత ఆ టికెట్టు అక్కడున్న ఒవ్యక్తికి చూపించి బస్సు కండక్టర్ మా వద్ద నుండి245 రూపాయలు తీసుకొని ఈ టికెట్ ఇచ్చారు మేము వాయల్పాడు నుంచి చింతపర్తి లో దిగాలని చెప్పాము అయితే వారు మమ్మల్ని కలికిరిలో దింపేసి వెళ్లిపోయారు ఇది ఎక్కడికి వరకు టికెట్ ఉందని చూడమని చెప్పగా ఆ వ్యక్తి ఆ టికెట్టు ను చూసి వాయల్పాడు నుండి తిరుపతి వరకు ఉన్నదని చెప్పగా వారు ఇద్దరూ మేము చాలా మోసపోయామని మాలాంటి పాదయాత్రలను చదువులేని వారిని బస్ కండక్టర్ ఇలా మోసం చేయడం న్యాయం కాదని ప్రస్తుతం కలికిరి టమాటా మార్కెట్ యార్డులో మా బంధువులతో పాటు మేము ఇక్కడ ఉండి తెల్లవారితో మళ్లీ మా పాదయాత్రను ప్రారంభం చేయనున్నామని వారు తెలిపినట్లు తెలిపారు.

అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా ప్రొద్దుటూరు:రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అసాంఘీక కార్యకలాపాలకు ప్రొద్దుటూరు అడ్డాగా మారిందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు మా పార్టీ అధికారంలోకి వస్తే అసాంఘీక కార్యక్రమాలను రూపుమాపుతామని చెప్పి అధికారంలోకి వచ్చాక అసాంఘీక కార్యకలాపాలు ప్రొద్దుటూరును అడ్డాగా చేసుకున్నారన్నారు. మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణాతో పాటు పేదల బియ్యం పక్కదారి పట్టిస్తున్నారని, ఇది ప్రొద్దుటూరు ప్రజలు గమనించాలన్నారు. ప్రొద్దుటూరులో మట్కా చీటీలు దొరికాయన్నారు. కోట్ల రూపాయలు మట్కా బీటర్లు, చీటిలు రాస్తున్నారని అన్నారు. ఇవన్నీ కాకుండా మద్యాన్ని ఏరులై పారిస్తూ గ్రామీణ ప్రాంతాలలో బెల్టుషాపులు ఏర్పాటుచేసి పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. గోవా మద్యం సైతం ప్రొద్దుటూరులో యదేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అసాంఘీక కార్యకలాపాలు అరికట్టేదిశగా చర్యలు తీసుకోకుండా శనివారం జిల్లా ఎస్పీని కలిసి జార్జిక్లబ్‌లో జూదం ఆడేందుకు పర్మిషన్ కోరడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పుడు జరిగే అసాంఘీక కార్యకలాపాలు అధికం అని మా హయాంలో లేవని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ శేఖర్‌యాదవ్, మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, నాగేంద్రరెడ్డి, ముని వంశీధర్‌రెడ్డి, మన్నే సత్యం, ఆంజనేయులు, గుర్రం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట చెరువు శ్రీరామ ఎత్తిపోతల పథకం

పనులు చేపట్టాలని కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర -ఒంటిమిట్ట :చెరువు ఎత్తిపోతల పథకం మరమ్మత్తుపనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు కల్లుగీత కార్మిక శాఖ రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరవెంకట నరసయ్య సోమవారం వినతిపత్రం అందించినట్లు తెలిపారు ఒంటిమిట్ట శ్రీరామ ఎత్తిపోతల పథకం పైపులైను చెందిన పైపులు పగిలి మూడు నెలలు గడుస్తున్నా మరమ్మతులు చేపట్ట కుండ ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు సోమశిల బ్యాక్ వాటర్ నుండి ఒంటిమిట్ట చెరువుకు నీళ్లు నిప్పెందుకు సుమారు 35 కోట్ల రూపాయల వ్యయంతో 2014లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో శ్రీరాముల ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేసి 2015 వరకు చెరువుకు నీళ్లు నింపడం జరిగింది అన్నారు కదా 2019 నుండి 2023 సంవత్సరం వరకు వైసిపి ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో చెరువు కు నీరు నింపలేదని ఆరోపించారు ఒక టీఎంసీ కెపాసిటీ కలిగిన చెరువుకు సోమశిల బ్యాక్ వాటర్ ద్వారా నీరు నింపాల్సిందన్నారు గత నాలుగు సంవత్సరాలుగా వైసిపి హయాంలో చెరువుకు నీరునింపకపోవడంతో ఒంటిమిట్ట మండలంలో కరువు చాయలు అలముకున్నాయి అన్నారు ఫిబ్రవరి నెల దాటితే సోమశిల బ్యాక్ వాటర్‌లో నీరునిలువ ఉండద అన్నారు ఏప్రిల్ మాసంలో ఒంటిమిట్టలో జరిగే బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా చెరువు ఆయకట్టులోసుమారు 5, ఎకరాలలో పంటల పండించక కృత్రిమ కరువు పరిస్థితి ఏర్పడిందన్నారు ఇప్పటికైనా కలెక్టర్ చొరవ తీసుకొని శ్రీరామ ఎత్తిపోతల పథకం పైపులైను మరమ్మత్తు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు ఒంటిమిట్ట చెరువు నీటి సంఘం సభ్యుడు బాల మునయ్య రామకృష్ణ ఈశ్వరయ్య తదితరులు ఉన్నారు.

ప్రకృతి సేద్యం లాభదాయకం

విశాలాంధ్ర-నందలూరు : ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో లాభదాయకం, ఆరోగ్యకరమని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల యూనిట్ ఇన్చార్జి కృష్ణయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వల్ల కలిగే లాభాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడులు పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చునని అన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల వచ్చే ఉత్పత్తుల వల్ల అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు. ఘన, ద్రవ, బీజామృతం లతోపాటు ప్రకృతి ఎరువుల ద్వారానే తాము పంటలు పండించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మోడల్ మేకర్ పుష్ప, ఐసీఆర్‌పిలు విజయ కుమారి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

సికిందర్‌కి మాతృ వియోగం

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రామచంద్రా రెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లి: వైఎస్ఆర్సిపి నాయకులు సికిందర్ తల్లి సోమవారం మృతి చెందడంతో వారి ఇంటికి చేరుకుని మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికిందర్ కుటుంబం మా కుటుంబంతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నాయని వారి అమ్మ మృతి చెందడం చాలా బాధ కలిగించిందన్నారు సికిందర్ అమ్మకు ఆత్మశాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరుతున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముక్తియార్ మాజీ సర్పంచ్ జమీర్ అలీ ఖాన్ మండల ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర కాలేశా మస్తాన్ నల్లకాసుల శేఖర్ పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి సలహా సంఘం

సభ్యున్ని సన్మానించిన మాజీ మంత్రి

విశాలాంధ్ర- పీలేరు: అన్న మయ్య జిల్లా అభిరుద్ది సమన్వయ సలహా సంఘం సభ్యున్నిగా ఎంపికైన పీలేరు సర్పంచ్ డాక్టర్ హబీబ్ బాషా ను పుంగనూరు శాసనసభ్యులు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి సన్మానించారు. ఈ మేరకు జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న అభిరుద్ధి కార్యక్రమాలను ఈ కమిటీ పర్యవేక్షణలో ఉంటుంది. ఈ కమిటీ లో అధ్యక్షులుగా ఎంపీ. పెద్దిరెడ్డి మిద్దున్ రెడ్డి వ్యవహరిస్తారు. ఇందులో కో - కన్వీనర్ గా జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ సమావేశం శుక్రవారం చిత్తూరు లోని జిల్లా పరిషత్ సమావేశ భవనంలో జరగనున్నది. ఈ సందర్భంగా హబీబ్ మాటల ాడుతూ ఈ పదవి తమకు దక్కడం పై తమ రాజకీయ గురువులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి,ఎంపీ. మిద్దున్ రెడ్డి, తంబ ళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాధ రెడ్డి, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డిలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపామని అన్నారు.

ద్విచక్ర వాహనం, ఆటో ఢీ

విశాలాంధ్ర-గాలివీడు : మండలకేంద్రంలోని గ్రామీణ బ్యాంకు వద్ద ఆటో బైక్ ఢీ కొన్న ఘటనలో ద్విచక్ర వాహనదారుడు సాయిప్రతాప్ రెడ్డి గాయపడ్డాడు. స్థానికుల కథనం మేరకు గోపనపల్లె గ్రామం చీపురమొల్లపల్లెకు చెందిన సాయి ప్రతాప్ రెడ్డి సోమవారం బస్టాండ్ నుండి గేటు వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీ కొనడంతో సాయిప్రతాప్ రెడ్డి కుడికాలు విరిగింది. మెరుగైన వైద్యం క్షతగాత్రున్ని కోసం 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

జిల్లా చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.కృష్ణ

విశాలాంధ్ర-రాయచోటి: చేనేత కార్మికుల సమస్యలు సత్వరం పరిష్కరిస్తామని జిల్లా చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.కృష్ణ పేర్కొన్నారు. రాయచోటి పట్టణం చేనేత, జౌలి శాఖ కార్యాలయంలో సోమవారం చేనేత కార్మిక సంఘం ముద్రించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 34 సంవత్సరాలుగా చేనేత కార్మికుల సంక్షేమం, ఉపాధి చేనేత రక్షణకు యూనియన్ ఎంతో పనిచేస్తుందని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో చేనేత కార్మికులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను తాము సక్రమంగా అమలు చేస్తామని కార్మికులకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ సహాయ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ రాజు ప్రసం గించారు. ఈ సమావేశంలో చేనేత యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల వాసు పారాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రామ్మోహన్, రాష్ట్ర కార్యదర్శి గురుస్వామి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామకృష్ణ, రామచంద్ర, తిరుమలేష్, ఈశ్వరయ్య, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా వున్న రాళ్లను తొలగించండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి రైల్వే ఓవర్ బ్రిడ్జి పక్కన రహదారి వెంబడి మట్టిని ఇటీవల పురపాలిక యంత్రాంగం జేసీబీ సాయంతో తొలగించారు. అయితే ఆ సమయంలో లభ్యమైన రాళ్లను అక్కడే ఓ చోట కుప్పగా ఉంచారు. ఇక్కడి రాళ్లను తొలగించకుండా పారిశుధ్య పనుల సమయంలో ఉదయం వేళ సిబ్బంది ఎదురుగా ఉన్న దుకాణాల ముందు పడవేయడం, అవి దుకాణాల వద్ద అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయని భావిస్తున్న సదరు దుకాణ యజమానులు వాటిని తిరిగి యధాస్థానంలోకి వేయడం జరుగుతోంది. ఇప్పటికైనా పురపాలిక అధికారులు అక్కడి రాళ్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా పులి సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ సునీల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి నివాసం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అనంతరం నగర మేయర్ సురేష్ బాబు నగరపాలక సంస్థ లోని ఆయన చాంబర్లో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మెన్ పులి సునీల్ కుమార్ వైయస్సార్ సిపి పార్టీ నాకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఇచ్చి నాకు పదవినివ్వడం గొప్ప విషయం అటువంటి పార్టీకి కష్ట కాలాల్లో పార్టీకి వెన్నంటి ఉండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, సమ్మెట బసవరాజు, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, తోట కృష్ణ, షఫీ, రమేష్ రెడ్డి, 42 వ డివిజన్ ఇంచార్జ్ షఫీ, అజ్మతుల్లా, రెడ్డి ప్రసాద్, కిరణ్, పాల్గొన్నారు.

భోగస్ పింఛన్ల ఏరివేతకు సర్వే.!

లబ్దిదారుల వద్దకు అధికారుల బృందం..క్షేత్రస్థాయిలో పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండలంలో నకిలీ ధృవపత్రాలతో దివ్యాంగ పింఛన్ పొందుతున్న వారిని గుర్తించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో సోమవారం ఎర్రగుంట్ల పట్టణ, మండల పరిధిలో అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది. అధిక మొత్తంలో దివ్యాంగ పించన్ పొందుతున్న వారిలో అనర్హుల లెక్క తేల్చేందుకు చర్యలు ప్రారంభించారు. పక్షవాతం, నరాల బలహీనత ఉన్నట్లు తప్పుడు పత్రాలతో లబ్ది పొందుతున్న వారిపై వేటు వేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయంవిదితమే. గత వైకాపా పాలనలో దివ్యాంగుడికి నెలకు రూ.3వేలు ఇవ్వగా..ఎన్డీఏ ప్రభుత్వం రూ.6వేలు ఇస్తోంది. మంచానికే పరిమితమైన వారిలో వ్యాధిని బట్టి రూ.3వేల నుంచి రూ.5వేలు గత ప్రభుత్వం ఇవ్వగా ప్రస్తుతం రూ.15వేలు అందిస్తోంది. వైకాపా పాలనలో ఆ పార్టీ వర్గీయుల్లో కొందరు అధికారులు, వైద్యులపై ఒత్తిడి తెచ్చి నకిలీ ధృవపత్రాలు పొంది పింఛన్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వైకల్యశాతం తక్కువగా ఉన్నా ఎక్కువగా నమోదు చేయించుకొని పింఛన్‌పొందుతున్నారని ఇటీవల నిర్వహించిన సర్వేలో స్పష్టమైంది. అర్హత లేకున్నా వైకల్య ధ్రువపత్రాలు పొంది తద్వారా పింఛన్లు అందుకుంటున్న వారి వివరాలు తెలుసుకునేందుకు యంత్రాంగం ఎర్రగుంట్ల అర్బన్, మండల పరిధిలోని గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది. ఇందులో భాగంగా పింఛన్లు పొందుతున్న వారిని స్వయంగా కలుసుకొని వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. వైద్య ఆరోగ్యశాఖ సిఫారసులతో నెలకు రూ.15వేలు పొందుతున్న లబ్దిదారులను విచారించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పింఛన్ పొందుతున్నట్లు అధికారుల బృందం వివరాలు సేకరించారు. ఎర్రగుంట్ల పట్టణంలో 14, మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో 15 మొత్తం 29 మంది లబ్దిదారులను స్వయంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక డాక్టర్లు సూర్య ప్రకాశ్‌రెడ్డి, ఓబయ్య పాల్గొనగా వీరి వెంట స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు శ్రీనాధరెడ్డి, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ఓబులేసుతో పాటు పలువురు ఏఎన్‌ఎంలు ఉన్నారు.

పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి - జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకూడదని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేస్తామని ఎస్పీ తెలిపారు.

రైతు సమస్యల సాధనకై కలిసి రండి

విశాలాంధ్ర-సంబేపల్లె: జిల్లాలోని రైతు సమస్యల రైతులందరూ సంఘటితంగా కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. మండలం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం రైతులను సమావేశపరిచి వారందరికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనెల 8వ తేదీన రాయచోటి పట్టణం ఎన్జీవో హోమ్‌లో రైతు సంఘం జిల్లా మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కలిసికట్టుగా ఐకమత్యంగా రైతు సంఘ సమావేశాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి కోరారు. వెలిగల్లు ప్రాజెక్టు కాలువలో నాగిరెడ్డి జలాశయం ప్రాజెక్టు అసంపూర్తి పనులు జరికోన ప్రాజెక్టు పనులను సత్వరం చేపట్టి రైతులకు సాగునీటిని అందించాలని రంగారెడ్డి కోరారు.

మహా పాదయాత్రకు తరలిన గోవింద స్వాములు

విశాలాంధ్ర-సుండుపల్లె: గోవింద నామస్మరణలతో మార్మోగిన సుండుపల్లె పురవిధుల. కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి మహా పాదయాత్రకు తరలిన గోవింద స్వాములు తిరుమల 16వ మహా పాదయాత్రకు గోవింద మాలధారణ స్వాముల బృందం ఆధ్వర్యంలో మహా పాదయాత్ర సోమవారం ఉదయం మండల కేంద్రంలోని వీరుపాక్ష చెన్నకేశవ స్వామి ఆలయం నుండి ప్రారంభమైంది. మండల కేంద్రంలో ఊరేగింపుగా వెంకటేశ్వర స్వామి పటాన్ని మోసుకుని వెంకన్న దర్శనం కోసం వందలాదిమంది భక్తులు బయలుదేరారు. సుండుపల్లె పురవీధుల్లో భక్తులు పాదయాత్రలో పాల్గొనే వారికి టెంకాయలు కొట్టి హారతులు ఇచ్చారు. వైకుంఠ ఏకాదశికి తిరుమలకు చేరుకొని వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడమే లక్ష్యంగా బయలుదేరారు. మహా పాదయాత్రగా బయలుదేరిన గోవింద మాల దారులు భక్తులకు మడితాడు సమీపంలో అల్పాహారాన్ని సుండుపల్లెకు చెందిన తిరుమలయ్య కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి : కమిషనర్ ఎన్.మనోజ్‌రెడ్డి

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ : కమిషనర్ ఎన్.మనోజ్‌రెడ్డి ప్రజా సమస్యలను పరిష్క రించు ప్రజా సమస్యల పరి ష్కార వేదికను కడప నగర పాలకసంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శాఖధిపతి లో,అధి కారులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చినటువంటి అర్జీలను న్యాయ పద్ధతిలో వాటికి కేటాయించిన సమయంలో స్వయంగా వెళ్లి పరిష్కరించి విధంగా చర్యలు తీసుకోవాలని అధికారు లకు ఆదేశించారు. అధికారులు అర్జీ పరిష్కరణ చేయు సమయంలో ఆ అర్జీదారునితో మాట్లాడుతూ ఆ సమస్యలను పరిష్కరిం చాలని సూచించారు. అందులో భాగంగా నేడు మొత్తం 27 అర్జీలు వచ్చాయని తెలిపారు. వచ్చినటువంటి అర్జీలు అన్నిటినీ కూడా సకాలంలో పరిష్కరించి విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కే.రాకేష్ చంద్రం, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, సిటీ ప్లానర్ రమణ, సూపర్డెంట్ ఇంజనీర్ చెన్నకేశవరెడ్డి, రెవెన్యూ అధికారులు కన్నయ్య, భాస్కర్ గౌడ్ టౌన్ ప్లానింగ్ అధికారులు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన అదనపు కమిషనర్

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: కడప నగ రంలోని 5వ డివిజన్ అశోక్ నగర్ నందు సోమ వారం కడప నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాకేశ్ చంద్ర పర్యటించి డివిజన్లో ఉన్నటువంటి పలు సమస్యలపై పరిశీలించారని డివిజన్ నాయకులు బోనం శిలాస్, కొమ్మలపాటి సురేష్ బాబులు తెలిపారు. అశోక్ నగర్‌లోని అధ్వానంగా తయా రైన రోడ్లు, ఎక్కడికక్కడ మురుగు కాలువలను శుభ్రం చేయకుండా వదిలేసిన కాలువలు, అక్రమంగా నిర్మించుకున్న కట్టడాలు,స్మశానం దగ్గర ఉన్న కాలువలో పూడిక తీయకుండా వదిలేసిన వాటిని అన్నింటినీ పరిశీలించి తక్షణమే సంబంధిత అధికారులకు సూచనలిస్తూ అశోక్ నగర్ అభివృద్ధి కొరకు తప్పకుండా అధికారపరమైనటువంటి అన్ని పనులలో సహాయ సహకారాలు అందిస్తామని తెలియపరిచారు ముఖ్యంగా రెండవ సచివాలయం దగ్గర ఉన్న ఉప్పు నీటి ట్యాంకు దగ్గర రోడ్డులో అడ్డదిడ్డంగా ఉన్నటువంటి నిర్మాణాన్ని తొలగించి ఆ ఉప్పు నీటి ట్యాంకు నుండి వచ్చే వాటర్ దుర్వినియోగం కాకుండా ఉండేందుకు టాప్ ఏర్పాటు చేసి ఏదైతే అక్కడ ఉన్న రోడ్డు గుంతలమయమై అసంపూర్తిగా ఉందో తక్షణమే తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం అయినది ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ టిడిపి నాయకులు బోనం శిలాస్ 183వ బూత్ ఇంచార్జ్ బోనం అబ్రహం, ములయన్ సెల్వకుమార్ ,మజారి శివ ,మందపల్లి సుబ్బారావు , షేక్ ఇర్షాద్ తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

11న వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం లోని వైయస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ క్రీడా మైదానంలో నెహ్రూ యువ కేంద్రం, ఎస్ సివిఎస్ఆర్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి ల సంయుక్త సహకారంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 11వ తేదీన వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఒక ప్రకటన లో తెలిపారు. గెలుపొందిన విన్నర్, రన్నర్ టీమ్‌లకు నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాలతో పాటు మెమెంటోలు అందజేస్తామన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని ఆసక్తిగత వాలీబాల్ క్రీడాకారులు టీమ్ ల వారిగా 9966509364 కి సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవలసినదిగా ఆయన కోరారు.

ప్రతిభావంతులకు తేళ్ల సుబ్బారావు, రవి కుమార్ స్మారక బంగారు పతకం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వ విద్యాలయం ఎర్త్ సైన్స్ విభాగంలో ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం " తేళ్ల సుబ్బా రావు, తేళ్ల రవి కుమార్ స్మారక బంగారు పతకం" ఏర్పాటుచేశారు. ప్రకాశం జిల్లా చీరాల మండలం పేరాల గ్రామం విజయనగర్ కాలనీకి చెందిన టి. సుబ్బారావు భార్య పి.విశ్రాంతమ్మ,కుమారులు డా.టి. లక్ష్మీ ప్రసాద్ (ఎర్త్ సైన్స్ సహ ఆచార్యులు), టి.నిర్మల్ కుమార్, టి. నాగరాజు ఎర్త్ సైన్స్ విభాగంలో గోల్డ్ మెడల్ ఇన్‌స్టిట్యూషన్‌కు సంబంధించిన మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ పత్రాలపై వై వి యు వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. కృష్ణారెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య పి పద్మ సంతకాలు చేశారు. దాతలు విశ్వవిద్యాలయానికి రూ. 1,25 లక్షల చెక్కు ను గోల్డ్ మెడల్ స్థాపన, శాశ్వత నిధుల కోసం అందజేస్తామన్నారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేసిన తేళ్ల సుబ్బారావు సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంక్షేమానికి విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పేద విద్యార్థుల సంక్షేమం కోసం సేవలందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, డీన్ లు ఆచార్య ఏజీ దాము, ఆచార్య కంకణాల గంగయ్య, ఆచార్య వై సుబ్బరాయుడు, భూగర్భశాస్త్ర విభాగాధిపతి వి.సునీత, ఆచార్య కె. రఘుబాబు, ఆచార్య ఎన్. జయ రాజు, సహఆచార్యులు ఎస్. శ్రీనివాస్ గౌడ్, ప్రజా సంబంధాల విభాగం సంచాలకులు డా. పి.సరిత పాల్గొన్నారు.

వృత్తి విద్యతోనే ఉపాధి అవకాశాలు : ప్రిన్సిపాల్

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : సమాజంలో వృత్తి విద్యతోనే ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య పేర్కొన్నారు. శ్రీసాయి డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్ డిసి, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ సంస్థల సంయుక్తంగా నిర్వహించిన సేల్స్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలపై జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి విద్య లేకుండా ఏమీ సాధించలేరన్నారు. వ్యాపారంలో అభివృద్ధి చెందాలంటే మార్కెటింగ్ నైపుణ్యాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. మార్కెటింగ్ స్కిల్స్ పై ప్రాజెక్టు మేనేజర్ ఖలీల్ భాష విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి డిగ్రీ కళాశాల డైరెక్టర్ పి శ్రీనివాసులు, కో ఆర్డినేటర్ సుజాత, ఆడపాల శివకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలి

కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్ : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో పనిచేస్తున్న ఆర్‌పీ (రిసోర్స్ పర్సన్లు)లకు 4 నెలలుగా వేతనాలు ఇవ్వకపోతే కుటుంబాలు ఎలా పోషించు కోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి .వేణు గోపాల్ ఎల్.నాగసుబ్బారెడ్డి లు ప్రశ్నించారు. సోమవారం కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఆర్పీల అసోసియేషన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఆర్పిలకు నాలుగు నెలలుగా జీతాలు అందక పోవడంతో పండుగ పూట పస్తులేనా ఎలా జరుపుకోవాలని ఆలోచిస్తున్నారని క్రిస్మస్ పండుగ,కొత్త సంవత్సరం ముగియడంతో సంక్రాంతి పండుగ కూడా దగ్గరలోనే ఉండడంతో చేతిలో చిల్లి గవ్వ లేక ఆర్పీలు అప్పుల కోసం పరుగులు తీయాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం ప్రతినెలా 8వేల రూపాయల గౌరవ వేతనంతో పాటు మరో 2 వేల రూపాయలు ద్వారా గ్రూపులో అప్లోడ్ చేసిన దరఖాస్తులను బట్టి జీతాలు చెల్లిస్తామన్న గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రస్తుత ఎన్డీఏ కూటమి చంద్రబాబు ప్రభుత్వం ఒకరి కంటే ఒక్కరికి పూర్తి వేతనం చెల్లించిన దాఖలాలు లేవని ఆరోపించారు. 3 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసుకున్న ఆర్పీ, యనిమేటర్లను తొలగించి చాలని ఇచ్చిన కాల పరిమితి సర్క్యులర్ ని తక్షణం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యని మేటర్లపై రాజకీయ వేధింపు లు, తొలగింపులు పెరిగిపో యాయని విమర్శించారు. పేద మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలకు, మంత్రుల సమావేశాలకు ద్వారా మహిళలను మరియు ప్రజలను సమీకరించడంలో కీలక పాత్ర వహిస్తూ ప్రభుత్వానికి మరింత మంచిపేరు తెచ్చేలా ఆర్పీలు సేవలు అందిస్తున్న సకాలంలో జీతాలు అందక పోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంవాల్సి వస్తున్నదన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి,కనీస వేతనాలు అందించి,సామాజిక భద్రతా చట్టంలో భాగంగా పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని డిమాడ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా, ఆర్‌పిలు విజయలక్ష్మి, సుజాత, సరస్వతి,ఉమా, చంద్రకళ, స్వేత, కళావతి, ప్రభావతి, ఇందిరమ్మ, నాగలక్ష్మి,రాధ, ప్రసన్న, వెంకటసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

విలువ ఆధారిత ఉత్పత్తుల ఆవశ్యకతపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధి లోని బ్రాహ్మణపల్లె గ్రామంలో సోమవారం విలువ ఆధారిత ఉత్పత్తుల ఆవశ్యకతపై ఫుడ్‌టెక్నాలజీ అధ్యాపకులు అవగాహన కల్పించారు. ఓపులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం" లో భాగంగా ఏడు రోజుల పాటు అనగాఈ నెల 10వ తేదీ వరకు పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు సోమవారం గ్రామంలో "స్వచ్ఛ భారత్ కార్యక్రమం" నిర్వహించారు అనంతరం "పండ్లు,కూరగాయల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ప్రదర్శన" నిర్వహించారు. నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ ప్రీస్కూల్ పరిసర ప్రాంతాలలో చెత్తను తొలగించారు, ఈ మూడు పాఠశాలల పరిసర ప్రాంత మురుగునీటి కాలువల పూడికలను మొత్తం తీసివేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు స్వచ్ఛ భారత్ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు అతి సులువుగా బొప్పాయి జామ్, టూటి ఫ్రూటి, మొదలగు ఇతర ఆహార పదార్థాల తయారీ విధానాలు స్వయంగా ప్రదర్శన చేసి చూపించారు. అనంతరం అధ్యాపకురాలు డాక్టర్ కీర్తి రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి విలువ ఆధారిత ఉత్పత్తుల యొక్క ఆవశ్యకత, వాటి ఉపయోగాలు గ్రామస్థులకు విపులంగా వివరించారు. బయట కంపెనీల తో పోలిస్తే కళాశాల వారు తయారు చేసిన జామ్ చాలా స్వచ్ఛముగా సులభమైన పద్ధతిలో ఉందని కొందరు గ్రామస్థులు పేర్కొన్నారు. అసోసియేట్ డీన్ ఎమ్. మాధవ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ సౌకర్యాలు చూడుటకు, శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనుట కు గ్రామస్థులను కళాశాలకు ఆహ్వానించామన్నారు. దీనికి బదులిస్తూ కొందరు గ్రామస్థులు తదుపరి కళాశాల నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనటానికి ఆసక్తిగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ, డాక్టర్ నివేదిత, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్. జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

విశాలాంధ్ర-సిద్ధవటం : పెన్నా పరివాహ ప్రాంతాల్లో ఇసుక అక్రమం గా జిల్లా కేంద్రానికి తరలిస్తున్న ట్రాక్టర్ ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. మండలంలోని, బండి కనుమ రహదారి వద్ద ఆదివారం సాయంత్రం ఇంచార్జ్ మండల ఎస్సై శివ ప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకు న్నామని ఏఎస్ఐ సుబ్బరామచంద్ర తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ చలమారెడ్డి గ్రామానికి చెందిన, చల్లా సుధాకర్ అనే వ్యక్తి ట్రాక్టర్ తో టక్కోలి గ్రామం పెన్నా నదిలో ఇసుక రవాణా చేసుకొని కడపకు ఇసుక తరలిస్తుం డగా వాహనాల తనిఖీల్లో భాగంగా ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని స్థానిక మండల తాసిల్దార్ మాధవి లతకు వాహనాన్ని అప్పజెప్పామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైటర్ కొండయ్య పాల్గొన్నారు.

వైవియులో టీఎన్ఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్: తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ రూపొం దించిన 2025 ఏడాదికి సంబంధం చిన క్యాలెండర్ ను సోమవారం యోగి వేమన విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ పి.పద్మ, వై.వి.యు టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, నాయకులు భరత్ సింహా, అమృత్, ఉదయ్, బిల్లా నవీన్, ఫరీద్, ఆసిఫ్, సురేంద్ర, సింహాద్రి, అర్జున్, లిఖిత్, నవీన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

రంగనాథస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణదేవరాయల నాటి కాలంలో నిర్మితమైన శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వపరంగా తాను కృషి చేస్తానని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సోమవారం ఆలయం లో రంగనాథ స్వామి వారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే ఆలయ పరిసరాలను పరిశీలించి వివరాలను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటరమణ అని అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, అవసరమైన ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్సీరాంగోపాల్ రెడ్డికి ఈవో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ రంగనాథ స్వామి ఆలయ ఎంతో మహిమాన్వితమైనదని , చిన్నప్పటినుంచి ఆలయాన్ని చూస్తూనే ఉన్నానని ఆలయ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ నిలిచిపోయిన అభివృద్ధి పనులను కొనసాగిస్తామని, నిలిచిపోయిన సదరు అభివృద్ధి కార్యక్రమాలను ఆలయ కార్యవర్గ %శీ% తమ దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. అనంతరం ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై ఈవో వెంకటరమణతో చర్చించారు. అంతకు మునుపు ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ, గిరిధర శర్మలు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గుప్తా మెడికల్ అధినేత మేడం దినేష్ కుమార్, డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్ ,శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు,టిడిపి నాయకులు టైలర్ శివారెడ్డి తదితరు నాయకులు ఉన్నారు.